క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపీటీసీ మృతి

సిర్పూర్(టి): మండలంలోని లోనవెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కర్మాన్‌కార్ తుకారాం(45) గురువారం రాత్రి మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సిర్పూర్(టి) నుంచి మహారాష్ట్రలోని గోండ్‌పిప్రి వైపు బైక్‌పై వెళ్తుండగా.. గోండ్‌పిప్రి సమీపంలో ట్రాలీ ఆటో ఢీకొని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆసుపత్రికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఇంటి పన్ను వసూలు చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో అంజద్‌పాషా

కెరమెరి: ఇంటి పన్ను వందశాతం వసూలు చేయాలని ఎంపీడీవో అంజద్‌పాషా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో ఒక్కో గ్రామ పంచాయతీకి 150 తగ్గకుండా కూలీలు పనులు చేయాలన్నారు. నర్సరీల్లో వంద శాతం జనరేషన్ ఉండాలని, కూలీలు కోసం గ్రీన్‌నెట్లు వేయాలన్నారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో నీటి సరఫరా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విశ్వేశ్వరావు, ఈజీఎస్ ఏపీవో మల్లయ్య పాల్గొన్నారు.

గడువులోపు పశువుల పాకలు నిర్మించాలి



పనులు పరిశీలిస్తున్న ఈజీఎస్ ఏపీవో, ఈసీ

కెరమెరి: ఈనెల 31లోపు పశువుల పాకల నిర్మాణం పూర్తి చేయాలని ఈజీఎస్ ఏపీవో మల్లయ్య, ఈసీ అక్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంతాపూర్, అగర్‌వాడ, భోలాపటార్ గ్రామాల్లో మహిళా శక్తి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పశువుల పాకలను పరిశీలించారు. ఒక్కో పాకకు రూ. 93 వేలు ప్రభుత్వం మంజూరు చేసిందని, నిర్మాణం ఆధారంగా బిల్లులు మంజూరు చేస్తామన్నారు. పనుల్లో నాణ్యతతో పాటు వేగవంతం చేయాలన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న డీఎల్‌పీవో

వాంకిడి: గ్రామాల్లో నీటిఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో ఉమర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నర్సరీల్లో నాటిన ప్రతీ విత్తనం మొలకెత్తేలా చూడాలన్నారు. గ్రంథాలయాలకు సెస్ చెల్లింపులు చేపట్టాలని, లబ్ధిదారుల నుంచి ఎల్‌ఆర్‌ఎస్ పేమెంట్స్ జరిగేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'పది' పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్



వివరాలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

ఉట్నూర్‌రూరల్: పది పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకొని పరీక్షలు రాశారు. 871 విద్యార్థులకు 868 మంది విద్యార్థులు హాజరయ్యారు., పరీక్ష కేంద్రాలు ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలలో వైద్య శిబిరం

నేరడిగొండ: మండలంలోని లఖంపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్ వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వేసవిలో విద్యార్థులు బయట తిరగవద్దని, వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ ఉత్తమ్, ప్రధానోపాధ్యాయుడు అశోక్ రావ్ పాల్గొన్నారు.

అడవుల్లో కార్చిచ్చు..!

- వన్యప్రాణుల ప్రాణాలకు ముప్పు
- కాలిపోతున్న విలువైన వృక్ష సంపద



వేంపల్లి అడవిలో ఏర్పడిన కార్చిచ్చు

సిర్పూర్(టి): వేసవిలో అడవుల్లో కార్చిచ్చు రగులుతుండటంతో విలువైన వృక్ష సంపద కాలిపోతోంది. అలాగే అడవుల్లో ఉండే వన్యప్రాణులకు ముప్పు తప్పడం లేదు. వేసవి ప్రారంభంలోనే కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని అడవుల్లో కార్చిచ్చు అంటుకుంటుడటంతో కార్చిచ్చులను అదుపు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. అటవీశాఖ అధికారులు తేరుకొని మంటలు ఆర్పేలోపే టేకు చెట్లు కాలిబూడిదవుతున్నాయి. అదేవిధంగా వన్యప్రాణులు చనిపోవడంతో పాటు అటవీ ప్రాంతాలకు ఆనుకొని ఉన్న గ్రామాల్లోని రైతుల పశువులకు, మేకలకు, గొర్రెలకు ముప్పు పొంచి ఉంది. దీంతో ప్రజలు, రైతులు ఏమి చేయాలో తోచక ఆందోళన చెందుతున్నారు.

సమీప గ్రామాలకు ముప్పు..

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ సబ్ డివిజన్ పరిధిలో అత్యధికంగా అటవీప్రాంతాలకు గ్రామాలు ఆనుకొని ఉన్నాయి. అదే విధంగా కాగజ్‌నగర్ డివిజన్ వన్యప్రాణులకు, పులులకు ఆవాస కేంద్రంగా ఉంది. దీంతో కార్చిచ్చులు ఏర్పడి అడవులు కాలితే అటవీ సంపదతో పాటు వన్యప్రాణులు చనిపోయే అవకాశం ఉంది.

వేంపల్లి అడవిలో కార్చిచ్చు..

కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని సిర్పూర్(టి) రేంజ్ పరిధిలోని వేంపల్లి అడవి ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కార్చిచ్చు ఏర్పడటంతో అటవీ సంపద, విలువైన టేకు చెట్లు, ఇతర కలప కాలి బూడిదయ్యాయి. వేంపల్లి అటవీప్రాంతానికి ఆనుకొని చింతకుంట, పెద్దబండ, అచ్చెల్లి, వేంపల్లితో పాటు కాగజ్‌నగర్‌లోని ఈజ్‌గాం బెంగాలీ క్యాంపులు ఉంటాయి. అదే విధంగా సిర్పూర్(టి)–కాగజ్‌నగర్ ప్రధాన రహదారి సైతం పూర్తిగా అటవీప్రాంతం మీదుగానే ప్రయాణికులు ప్రయాణం సాగిస్తుంటారు.

పశువులకు ముప్పు..



మండలంలోని చింతకుంట, పెద్దబండ, అచ్చెల్లి, భూపాల పట్నం, కేశవపట్నం, చీలపెల్లి, రావన్‌పల్లి, మేడిపల్లి ఇటిక్యాల పహాడ్, వేంపల్లి, చుంచుపల్లి గ్రామాలు పూర్తిగా అటవీప్రాంతాలకు ఆనుకొని ఉన్నాయి. అడవుల్లో కార్చిచ్చు ఏర్పడితే పశువులకు ముప్పు ఏర్పడుతుంది. అటవీశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి.

– మహేందర్ నాయక్. చింతకుంట

అధికారులు అందుబాటులో ఉండాలి



వేసవిలో అడవుల్లో కార్చిచ్చు ఏర్పడి మంటలు ప్రభలకుండా ఎక్కువ నష్టం వాటిల్లకుండా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రతీ నిత్యం గ్రామాల్లో అందుబాటులో ఉండి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలి.

– వెంకట రమణ, చింతకుంట

చల్లబడిన వాతావరణం



కౌటాల: కనికి గ్రామంలో విరిగిపడిన విద్యుత్ స్తంభం



కాగజ్‌నగర్‌రూరల్: ద్వారకానగర్‌లో తెగిపడిన విద్యుత్‌తీగలు

ఆసిఫాబాద్: జిల్లాలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో ఈదురుగాలుతో పాటు చినుకులు పడడంతో వాతావరణం చల్లబడింది. గత వారం రోజులుగా ఎండలతో సతమతమవుతుండగా, వర్షంతో ప్రజలు ఉపశమనం పొందారు. రానున్న మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలతో పాటు ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.



కౌటాల: కౌటాల– బెజ్జూర్ రహదారిపై..



రెబ్బెన : గొల్లగూడ రోడ్డు దెబ్బతిన్న షెడ్డు

షీటీం సేవలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలికల రక్షణ కోసం రాజ్యాంగంలోని చట్టాలను గురించి వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లతో పాటు, ఫోక్సో చట్టాలు, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. మహిళలపైన హింస, ఈవ్‌టీజింగ్, సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వో కవిత, ఏఎస్సై సునీత, సభ్యులు రమాదేవి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

తిర్యాణి: మహిళ చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని షీటీం ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని చెలిమల బాలికల ఆశ్రమ పాఠశాలల్లో వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు హింస, ఈవ్ టీజింగ్‌లకు గురైతే వెంటనే షీటీంలను సంప్రదించాలన్నారు. మహిళల వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి వివరించారు. మహిళ ఎస్సైలు తిరుమల, శిరిష, ఏఎస్సై నారాయణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి'



సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న గజేందర్

ఇచ్చోడ: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం వద్ద రూ. 18 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డుకు భూమిపూజ చేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ సీసీరోడ్లను నిర్మిస్తుందన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీవర్గాల కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 8 కోట్లతో సీసీరోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు కళ్లెం నారాయణరెడ్డి, సత్యవతి కోటేశ్వర్, జల్లెజాకు, బద్దం పోతారెడ్డి, ముస్తాపా పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు



బోరుబావి నీటిని పరిశీలిస్తున్న ఎంపీడీవో

నేరడిగొండ: నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. శుక్రవారం మండలంలోని బంధంరేగ డి, బుర్కపల్లి, పాషాతండా, రాజురా గ్రామాల్లో పర్యటించారు. నీటి సమస్యలపై ఆరా తీసి అక్కడున్న బోరు బావుల ద్వారా నీటిని అందేలా ఏర్పాటు చేశారు. నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

ఇచ్చోడ: తాగునీటి ఎద్దడి నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మండంలోని గాంధీనగర్, బోరిగామ, కామగిరి గ్రామాల్లో పర్యటించి తాగునీటి ఎద్దడి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి నెలకొనే అవకాశాలు ఉన్నాయన్నారు. గ్రామస్తులు ఎవరూ కూడా ఇబ్బంది పడకుండా తాగునీటి సమస్యల పరిష్కస్తామన్నారు. ఆయన వెంట ఎంపీవో సత్యానంద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డుపై కంకర..



కెరమెరి మండలంలోని సావర్‌ఖెడా గ్రామానికి వెళ్లే దారిలో కంకర, ఇసుక వేయడంతో ప్రయాణికుల తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కాలంలో కొంతదూరం రోడ్డు వేయాలనే ప్రయత్నంలో భాగంగా రోడ్డుపై కంకర వేశారు. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు రోడ్డు నిర్మాణానికి బ్రేక్ వేశారు. అటవీ పరిధిలో ఉందని పనులను నిలిపివేశారు. కానీ రోడ్డుపై ఉన్న కుప్పలను తొలగించడం మరిచిపోయారు. – కెరమెరి

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం



పరీక్ష హాల్‌లోకి వెళ్తున్న బాలికలు



పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు

బెజ్జూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 146 మంది విద్యార్థులకు 145 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. కేజీబీవీ కేంద్రంలో 130 మందికి 130 మంది హాజరయ్యారు. బెజ్జూర్‌లోని రెండు కేంద్రాల్లో 276 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 275 మంది హాజరయ్యారు.

సిర్పూర్(టి): మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 635 మంది విద్యార్థులకు 634 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా ఒక్క విద్యార్థి మాత్రమే గైర్హాజరైనట్లు ఎంఈవో వేణుగోపాల్ తెలిపారు.

వందశాతం హాజరు

తిర్యాణి: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో పరీక్ష కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పది పరీక్షల్లో 234 మందికి 234 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో అంజయ్య తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ సూర్యప్రకాశ్ పరిశీలించారు.

కెరమెరి: మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మోడిలోని బాలికల గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమైయ్యాయి. మొత్తం 336 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు సీఎస్, డీవోలు నర్సయ్య, చంద్రశేఖర్, తుల్సిరాం, గోపాల్ తెలిపారు. ఫ్లయింగ్ స్కార్డ్ దేవాజీ కెరమెరి పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు.

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రంలో పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 148 మంది విద్యార్థులకు 148 మంది పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ ప్రసాద్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో అల్బర్ట్ పరిశీలించారు.

దహెగాం: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 150 మంది విద్యార్థులకు 149 మంది పరీక్షకు హాజరైనట్లు సీఎస్ రామచంద్రారెడ్డి తెలిపారు. కేజీబీవీలో 116 మందికి 116 మంది హాజరైనట్లు సీఎస్ అమరేందర్ రెడ్డి తెలిపారు.

24న వారసంత వేలం

సిర్పూర్(టి): సిర్పూర్(టీ) మేజరు గ్రామ పంచాయతీ పరిధిలో అంగడి బజార్‌లో ప్రతీ శనివారం నిర్వహించే వారసంతకు ఈనెల 24న వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు వేలం ఉంటుందన్నారు. రూ. 50 వేల చెల్లించి పాల్గొనవచ్చని తెలిపారు.

కౌటాల: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈనెల 25న పశువుల సంత, వారాంతపు సంతల వేలం నిర్వహించనున్నట్లు కౌటాల గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ శుక్రవారం తెలిపారు. వారాంతపు సంతకు రూ. 75 వేలు, పశువుల సంతకు రూ. 1.50 లక్ష డిపాజిట్ చేయాలన్నారు. ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు మేకల సంత వేలం

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం మేకల సంత వేలం వేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18న నిర్వహించిన వేలంలో పాల్గొన్న ఇద్దరు వ్యక్తులు గ్రామ పంచాయతీ నిబంధనలు ఉల్లంఘించడంతో ఇరువురి డిపాజిట్లు రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

అడవుల రక్షణ అందరి బాధ్యత



వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న అధికారులు

ఇంద్రవెల్లి: హరితహారంలో నాటిన ప్రతీ మొక్కను రక్షించడంతో పాటు అటవీ సంపదను కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఎఫ్‌ఆర్‌వో సంతోష్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శంకగూర్‌గూడ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఎఫ్‌ఆర్‌వోలు చంద్రరెడ్డి, రాజేందర్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని హరిత వనం పార్కులో ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలను శుక్రవారం అటవీశాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా హరిత వనం పార్కులో చెత్తను ఏరివేశారు. ఎఫ్‌ఆర్వో గులాబ్‌సింగ్ మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లు చాలా అవసరమన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎఫ్‌ఆర్వో ప్రమోద్ కుమార్, అటవీ శాఖ ఉద్యోగులు గులాబ్, అహ్మద్ ఖాన్, మోహవత్‌రావ్, ధన్‌సింగ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై ఫిర్యాదు



ఎస్సైకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

బెజ్జూర్: బెజ్జూర్ తహసీల్దార్‌పై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో షణ్ముఖ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు, కబ్జాలు చేసినా.. తహసీల్దార్ భూమేశ్వర్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. శుక్రవారం ఎస్సై ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలో రెవెన్యూ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో కట్టాలు చేపడితే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి



నర్సరీ పరిశీలిస్తున్న ఎంపీడీవో అల్బర్ట్

పెంచికల్‌పేట్: పంచాయితీల్లోని న ర్సరీల్లో మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో అలబ్ట్ అన్నారు. శుక్రవారం బొంబా యిగూడ గ్రామంలోని నర్సరీని పరి శీలించారు. ప్రతిఒక్కరూ నర్సరీల్లో రిజిస్టర్‌లను క్రమం తప్పకుండా రా యాలని సూచించారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్‌ఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధిహామీ పనుల వివరాలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీవో సతీష్, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్‌ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.